HICON SERIES

CLASS 3 TELUGU

తెలుగు వెలుగు 3

LESSON 3







CLICK HERE TO ACTIVATE

LESSON

PART 2


# 3 మహాత్ముడు



కత్తి పట్టలేదు, యుద్ధం చేయలేదు. అహింస, సత్యాగ్రహం ఆయుధాలుగా తెల్లదొరలను గడగడలాడించాడు. ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టాడు. ఆయనే మన బోసి నవ్వుల తాత గాంధీజీ.

గాంధీజీ పూర్తి పేరు మోహనదాస్ కరంచంద్ గాంధీ. ఈయన 1869వ సంవత్సరం, అక్టోబరు 2న గుజరాత్ రాష్ట్రం లోని పోరుబందరులో జన్మించారు. తండ్రి పేరు కరంచంద్ గాంధీ. తల్లిపేరు పుతలీబాయి.

బాల్యంలో జరిగిన అనేక సంఘటనలు గాంధీజీ వ్యక్తిత్వాన్ని ప్రభావితం చేసాయి. చిన్నతనంలో గాంధీజీ ఒకసారి అబద్ధం ఆడాడు, దొంగతనం చేశాడు. తప్పుచేశాను అనిపించింది. ఒక రోజు పశ్చాత్తాపంతో తండ్రి దగ్గరకు వెళ్ళి తన తప్పులు ఒప్పుకున్నాడు. కానీ తండ్రి ఏమీ అనలేదు. తనలో తానే ఎంతగానో బాధపడ్డాడు. తండ్రి క్షమాగుణం గాంధీజీ మనస్సును పూర్తిగా మార్చివేసింది. ఆ రోజు నుండి ఇంకెప్పుడూ దొంగతనం చేయకూడదు, అబద్ధం ఆడకూడదు అని నిర్ణయించుకున్నాడు. తండ్రి నుండి ధైర్యం, సహనం, ప్రేమ నేర్చుకున్నాడు. తల్లి పుతలీబాయి చెప్పిన శ్రవణకుమారుని కథ, తాను చిన్నతనంలో చూసిన“ సత్యహరిశ్చంద్ర ” నాటకం గాంధీగారిని ఎంతగానో ప్రభావితం చేశాయి.





H3TR

గాంధీజీ విద్యాభ్యాసం పోరుబందరులోనూ, రాజ్‌కోట్‌లోనూ కొనసాగింది. ఇంగ్లాండు దేశం వెళ్ళి న్యాయశాస్త్ర విద్యను అభ్యసించాడు. ఆ కాలంలోనే బెర్నార్డ్‌షా వంటి గొప్పవారితో పరిచయం ఏర్పడింది. గాంధీజీ అనేక మతగ్రంథాలను చదివాడు.

అప్పటి ఆచారం ప్రకారం 13 ఏండ్ల వయస్సులో గాంధీజీకి కస్తూర్బాయితో వివాహం జరిగింది. వీరికి నలుగురు కుమారులు. తరువాత కాలంలో గాంధీజీ దక్షిణాఫ్రికాదేశం వెళ్ళి 21 సంవత్సరాలు అక్కడే జీవించాడు. అక్కడ జాతి వివక్షతలు గాంధీజీకి సమాజంలోని అన్యాయాలను కళ్ళకు కట్టినట్టు చూపాయి.సరయిన టికెట్ ఉన్నప్పటికీ రైలుబండి మొదటి తరగతి నుండి గాంధీజీని బయటకు నెట్టి వేశారు. హోటళ్ళలోనికి కూడా రానివ్వలేదు. కేవలం తెల్లవాడు కానందువలన ఈ వివక్షను ఎదుర్కోవలసి వచ్చింది. అక్కడే గాంధీజీ పోరాట పటిమకు, నాయకత్వానికి బీజాలు మొలకెత్తాయి. ఆయన భారతదేశంలో ఏమి చేయాలో స్పష్టమైన అవగాహన ఏర్పడింది.










స్వదేశానికి తిరిగివచ్చిన గాంధీ స్వాతంత్ర్యోద్యమానికి నాయకత్వం వహించాడు. గోపాలకృష్ణ గోఖలే గాంధీగారికి రాజకీయ గురువు. స్వాతంత్ర్యం కోసం ఎన్నో పోరాటాలు, సత్యాగ్రహాలు చేశాడు. బ్రిటిష్ సర్కారు దౌర్జన్యాలకు ఎదురునిలిచి జైలుకు వెళ్ళాడు. అహింస, సత్యాగ్రహం ఆయుధాలుగా బ్రిటిష్ పాలన నుండి భారతదేశానికి విముక్తిని ప్రసాదించాడు. ప్రజల గుండెల్లో 'మహాత్ముడి' గా నిలిచిపోయాడు.

1948, జనవరి 30వ తేదీన నాథూరామ్ గాడ్సే జరిపిన కాల్పుల్లో మహాత్మాగాంధీ మరణించాడు. 'జాతిపిత'గా భారతీయుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడు.

# అభ్యాసం

## I. అర్థాలు

| | | |
|---|---|---|
| సత్యాగ్రహం | = | అహింసా మార్గంలో కార్యమును సాధించు ఒక విధానము |
| ఆయుధము | = | పనిముట్టు |
| స్వాతంత్ర్యం | = | స్వేచ్ఛ |
| జన్మించు | = | పుట్టు |
| పశ్చాత్తాపం | = | తప్పు చేశానన్న బాధ |
| సహనము | = | ఓర్పు |
| అభ్యసించు | = | నేర్చుకొను |
| వివాహం | = | పెండ్లి |
| ఆచారం | = | పద్ధతి |
| వివక్షత | = | భేద భావము |
| విముక్తి | = | బాధలనుండి బయటపడు |

## II. పదజాలం

**(అ) ఈ క్రింది పదాలకు వ్యతిరేకపదాలు రాయండి.**

1. అహింస × ______________
2. సత్యం × ______________
3. స్వాతంత్ర్యం × ______________
4. స్వదేశం × ______________
5. వివక్ష × ______________
6. అన్యాయం × ______________

**(ఆ) వచనాలను రాయండి.**

| | ఏకవచనం | – | బహువచనం |
|---|---|---|---|
| 1. | ఆయుధం | – | ______________ |
| 2. | కన్ను | – | ______________ |
| 3. | ఉద్యమం | – | ______________ |
| 4. | ______________ | – | దొరలు |
| 5. | భారతీయుడు | – | ______________ |
| 6. | ______________ | – | బీజాలు |

**(ఇ) ఈ క్రింది ఖాళీలను పూరించండి.**

1. గాంధీజీ పూర్తి పేరు ______________________
2. గాంధీజీకి ఇంగ్లాండ్‌లో______________ వంటి గొప్పవారితో పరిచయం ఏర్పడింది.
3. గాంధీజీకి తల్లి చెప్పిన కథ ______________________
4. గాంధీజీ మరణించిన రోజు ______________________
5. గాంధీ మనసును మార్చినది ______________________ క్షమాగుణం.
6. జాతిపిత గాంధీజీ ______________________ దేశంలో 21 సంవత్సరాలు ఉన్నాడు.

**(ఈ) సరైన జవాబును గుర్తించి బ్రాకెట్లో రాయండి.**

1. గాంధీజీ జన్మించిన రాష్ట్రం ( )

   ఎ) ఆంధ్రప్రదేశ్ బి) గుజరాత్ సి) తెలంగాణ

2. గాంధీజీ తల్లి పేరు ( )

   ఎ) పుతలీబాయి బి) కస్తూర్బాయి సి) శ్రావణి

3. గాంధీజీ రాజకీయ గురువు ( )

   ఎ) బెర్నార్డ్‌షా బి) హరిశ్చంద్ర సి) గోఖలే

4.. గాంధీజీ ఆయుధాలు ( )

   ఎ) అహింస బి) సత్యాగ్రహం సి) అహింస, సత్యాగ్రహం

**(ఉ) ఈ క్రింది వాటిని జతపరచండి.**

| | | | |
|---|---|---|---|
| 1. | గాంధీజీ తండ్రి | ( ) | (క) గాంధీజీ |
| 2. | భారత జాతిపిత | ( ) | (గ) ఇంగ్లాండు |
| 3. | న్యాయశాస్త్ర విద్య | ( ) | (చ) కస్తూర్బాయి |
| 4. | గాంధీజీ భార్య పేరు | ( ) | (జ) సత్యహరిశ్చంద్ర |
| 5. | గాంధీజీని ప్రభావితం చేసిన నాటకం | ( ) | (ట) కరంచంద్ గాంధీ |

## III. ప్రశ్నావళి

**(అ) ఈ క్రింది ప్రశ్నలకు రెండు లేదా మూడు వాక్యాలలో జవాబులు రాయండి.**

1. గాంధీజీ ఎప్పుడు జన్మించాడు ?
2. గాంధీజీకి ఇంగ్లాండులో ఎవరితో పరిచయం ఏర్పడింది ?
3. గాంధీజీ రాజకీయ గురువు ఎవరు?
4. గాంధీజీని హత్య చేసినది ఎవరు ?
5. గాంధీజీ ఆయుధాలు ఏవి ?

**(ఆ) ఈ క్రింది ప్రశ్నలకు ఆరు వాక్యాలలో జవాబులు రాయండి.**

1. గాంధీజీని ప్రభావితం చేసిన అంశాలు ఏవి ?
2. దక్షిణాఫ్రికాలో గాంధీజీ ఎలాంటి వివక్షతను ఎదుర్కొన్నాడు ?

## IV. వ్యాకరణం

**ఈ క్రింది మాటలను పలకండి.**

| | | |
|---|---|---|
| అది | - | ఆది |
| ఇల | - | ఈల |
| ఉమ | - | ఊక |
| ఒడి | - | ఓడ |
| కల | - | కాలం |
| విరులు | - | వీరులు |
| గుడి | - | గూడు |
| మెడ | - | మేడ |

అది, ఇల, ఉమ, ఒడి, కల, విరులు, గుడి, మెడ వంటి పదాలలోని మొదటి అక్షరాలను ( అ, ఇ, ఉ, ఒ, క, వి, గు, మె) తక్కువగా అంటే పొట్టిగా పలుకుతున్నాం. వీటిని హ్రస్వాక్షరాలు అంటారు.

ఆది, ఈల, ఊక, ఓడ, కాలం, వీరులు, గూడు, మేడ వంటి పదాలలోని మొదటి అక్షరాలను (ఆ, ఈ, ఊ, ఓ, కా, వీ, గూ, మే) పొడవుగా సాగదీసి పలుకుతున్నాం. వీటిని దీర్ఘాక్షరాలు అంటారు.

(అ) పాఠంలోని హ్రస్వాలతో, దీర్ఘాలతో మొదలయ్యే కొన్ని పదాలను ఈ క్రింది పట్టికలో రాయండి.

| హ్రస్వాక్షర పదాలు | దీర్ఘాక్షర పదాలు |
|---|---|
| 1. ______ | 1. ______ |
| 2. ______ | 2. ______ |
| 3. ______ | 3. ______ |
| 4. ______ | 4. ______ |
| 5. ______ | 5. ______ |
| 6. ______ | 6. ______ |
| 7. ______ | 7. ______ |

## V. ప్రాజెక్టు పని



ఐదుగురు స్వాతంత్ర్య సమరయోధుల ఫోటోలను సేకరించి ఆల్బం తయారుచేయండి.